క్లుప్తంగా

ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం



మాట్లాడుతున్న సీఐ రాజశేఖర్ రెడ్డి

గుత్తి: విద్యార్థులు ర్యాగింగ్ జోలికి వెళ్లద్దు. ర్యాగింగ్ చట్ట రీత్యా నేరమని పామిడి సీఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. గుత్తి గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ర్యాగింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు, ర్యాగింగ్ చేస్తే చట్టంలో ఉన్న శిక్షలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో గేట్స్ కళాశాల ఎండీ రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, డైరెక్టర్ వీకే వాణి, ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



నగదు అందజేస్తున్న పెన్షనర్ల సంఘం సభ్యులు

పెద్దపప్పూరు: మండలంలోని జూటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు కౌసల్యకు రూ.5 వేలు, వైష్ణవికి రూ.3 వేలు, అంకృతకు రూ.2 వేల నగదు ప్రోత్సాహకాన్ని పెన్షనర్ల సంఘం సభ్యులు అందజేశారు. సంఘం అధ్యక్షుడు సత్యప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, పెన్షనర్లు ఆదినారాయణస్వామి, వీరారెడ్డి, అశ్వర్థరెడ్డి, రామచంద్రా రెడ్డి, కుళ్లాయిరెడ్డి, రమణరాజు, కరుణాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 2023–24లో టెన్త్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన దీక్షిత, కారుణ్యసాయి, రుచితను జేఎన్‌టీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వివేకానంద, రవీంద్రనాథ్, రంగనాథ్‌లు సన్మానించారు. విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు మెమెంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

శింగనమల: మండలంలోని తరిమెల గ్రామ సమీపంలోని పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను ఆదివారం రాత్రి శింగనమల పోలీసులు పట్టుకున్నారు. పెన్నానది నుంచి అక్రమంగా టీడీపీ కార్యకర్తలు రాత్రిళ్లు ఇసుక తరలిస్తుండడంతో గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు టిప్పర్‌ను సీజ్ చేశారు. అలాగే సలకంచెరువు వద్ద ఉన్న వంకలో నుంచి ఇసుక తరలిస్తున్నట్లు టీడీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో, ఇసుక తరలింపును నిలిపివేశారు. పోలీసులు ఎంత నిఘా వేసిన టీడీపీ కార్యకర్తలు అక్రమంగా ఇసుక తరలింపు ఆపడం లేదని, దీంతో బోర్లలో భూగర్భజలం అడుగంటిపోతోందని రైతులు వాపోతున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ సయ్యద్

తాడిపత్రిటౌన్: విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మెడికల్ ఆఫీసర్ సయ్యద్ ఇస్కిన్ హక్ సూచించారు. పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మలేరియా, డెంగీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. రాత్రిపూట దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నటరాజ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శంకర్, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ వరలక్ష్మి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఆమె మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

సంక్షేమ ప్రదాత వైఎస్సార్

సంక్షేమ పథకాల సృష్టికర్త, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, 108, 104, ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్ , పేదల పక్కా గృహాల నిర్మాణం తదితర పథకాలను వైఎస్సార్ సమర్థవంతంగా అమలు చేసి ప్రజల హృదయాల్లో కొలువై ఉన్నారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో కొలువైనారన్నారు.

- మాజీ ఎమ్మెల్యేలు వై.వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి
- ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



గుంతకల్లులో వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైవీఆర్



బీకేఎస్‌లో జోహార్ వైఎస్సార్ అంటూ నినదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



యల్లనూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రజా సేవే శ్వాసగా..సంక్షేమమే ధ్యాసగా పనిచేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం దివంగత సీఎం వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైవీఆర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా వచ్చి మెయిన్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైవీఆర్ మాట్లాడుతూ రాజకీయాల్లో విశ్వసనీయతకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు రాజశేఖరరెడ్డి అని ఆయన కొనియాడారు. రాజన్న భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన అందించిన సంక్షేమ, అభివృద్ధి పాలన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయన్నారు. అలాంటి మహానేత విగ్రహాలను పలుచోట్ల టీడీపీ గూండాలూ ధ్వంసం చేసి నిప్పంటించడం శోచనీయమన్నారు. టీడీపీ పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలే తప్ప అరాచకాలు సృష్టిస్తామంటే కుదరదన్నారు. నియోజకవర్గం ప్రజలు, పార్టీ కార్యకర్తలకు రక్షణగా నిలిచి కాపాడుకుంటానని భరోసానిచ్చారు. టీడీపీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకూ ప్రజల పక్షాన నిల్చుని పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సుంకప్ప, మోహన్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు ఎస్వీఆర్ మోహన్, భీమలింగప్ప, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, ఆలయాల ట్రస్ట్ మాజీ బోర్డు సభ్యులు, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా బాంధవుడు వైఎస్సార్

శింగనమల: ప్రజల మన్నలు పొందిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కొనియాడారు. మహానేత వైఎస్సార్ 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరంతరం పేదల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఏకైక నాయకుడిగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు.

వైఎస్సార్ చిరస్మరణీయుడు

బుక్కరాయసముద్రం: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోయారని వైఎస్సార్ సీపీ నేత ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట వద్ద వైఎస్సార్ సీపీ నాయకుడు వీరాంజనేయులతో కలసి ఆయన పార్టీ శ్రేణుల మధ్య మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు రైతాంగానికి పెద్ద పీట వేశారన్నారు. రైతన్నలు అంటే వైఎస్‌కు ఎనలేని ప్రేమ అన్నారు. నాటి నుంచి నేటి వరకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోయారన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడడం సరికాదన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, మండల కన్వీనర్ అంకే నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, సర్పంచ్ పార్వతి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, నాగలింగారెడ్డి, పూల నారాయణస్వామి, ముత్యాలశీ, అనంత వెంకటరెడ్డి, శివారెడ్డి, కాటమయ్య, లలితా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లలో సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ పట్టణ కన్వీనర్ పీరా, జెడ్పీ మాజీ సభ్యుడు , మాజీ ఎంపీపీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, కోనా మురళీధర్ రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లయ్య యాదవ్, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్‌యాదవ్, ఉపాధ్యక్షుడు సీపీ రంగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు రాము, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు వరదరాజులు, ఫరూక్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున, నాయకులు భాస్కర్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వన్నేదొడ్డి రంగస్వామి పాల్గొన్నారు.

పామిడి: పామిడిలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, నాయకులు, బొల్లు వెంకట్రామిరెడ్డి, బోయ రామచంద్ర, అనుంపల్లి సూరి, బీకే అన్వర్‌బాషా, సునీల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, గౌస్, మధుసూదన్‌రెడ్డి, సుంకన్న, సుధాకర్, వినోద్, రమణ, రాజు, సాకే ఓబులేసు, సూర్యనారాయణరెడ్డి, మాబు, ఉమేష్, శివ, గోపాల్, వీరా తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: జయంతి సందర్భంగా శింగనమలలో వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎంపీపీ యోగేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకట్రాముడు, నాగన్న, గోపాలురెడ్డి, లక్ష్మీనారాయణ, మండల కో–ఆప్షన్ మెంబరు ఆలీ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్‌వి నారాయణ, శ్రీనివాసులు నాయక్, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీకాంత్, గురుమూర్తి రెడ్డి, ఎల్.నాగరాజు, నాగవర్ధన్, అబ్దుల్, హేమచంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు. అలాగే తరిమెల, గుమ్మేపల్లి, వెస్ట్ నరసాపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నార్పల: వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద, సుల్తాన్‌పేటలోని రాజన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, పల్లె భూషణరెడ్డి, సర్పంచు రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, బాలనాగి బయ్యన్న, మస్నీల శివయ్య, గుత్తి గోపాల్ రెడ్డి, దాడితోట బాషా, చికెన్ గోపాల్, మోహన్, గిరిక పెద్దన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: గార్లదిన్నె, కల్లూరు, మర్తాడు, తిమ్మంపేట, తలగాచిపల్లిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పరంధామ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గట్టు రామక్రిష్టారెడ్డి, పుల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యల్లనూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ క్యాంస్య విగ్రహానికి సోమవారం జయంతి సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి, నాయకులు హరిశ్చంద్రారెడ్డి, పాతపల్లి ప్రభాకర్‌రెడ్డి, యల్లనూరు మూర్తి, జాఫర్, చేటప్ప, రమణ, శేఖర్, రంగనాథ్(మేటు)తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా సోమవారం వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు రామక్రిష్టారెడ్డి, ఓబులేసు పూలమాల వేసి నివాళులు అర్పించడంతో పాటు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడిపత్రిలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పుట్లూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



నార్పలలో వైఎస్సార్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న సత్యనారాయణరెడ్డి తదితరులు

పేదల గుండెల్లో వైఎస్సార్

తాడిపత్రిటౌన్: పేదల గుండెల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. తాడిపత్రి పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, ఏపీ సీడ్స్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, యువజన నాయకుడు యోగేశ్వరెడ్డి, జబ్బార్, లక్ష్మీ రంగయ్య, రామచంద్ర, బాలిరెడ్డి, పేరం ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రామక్రిష్ణ, నాగేశ్వరెడ్డి, పరమేష్, గణేష్, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

అనాథల నడుమ..

తాడిపత్రి రూరల్: మండలంలోని అవులతిప్పాయపల్లిలో ఉన్న రమణ మహర్షి ఆశ్రమంలో సోమవారం మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అనాథ పిల్లల నడుమ కేక్ కట్ చేశారు.

పెద్దపప్పూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా సోమవారం పెద్దపప్పూరు మండలంలోని వరదాయపల్లిలో వైఎస్సార్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు మహానేత విగ్రహానికి క్షీరాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన రైతన్నలకు చేసిన సాయం మరువలేనిదన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎంపీపీ బొంబాయి ఉమాదేవి ఇంటి వద్ద సమావేశమై, అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నప్ప, నాయకులు వెంకటనాయుడు, రామ్మోహన్, కోట చౌదరి, తిరుపతి, పెద్దయ్య, రామచంద్ర, రుక్మాంద రెడ్డి, పద్మనాభ రెడ్డి, జేసీ నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, కోనా వెంకటశివారెడ్డి, కోనా దేవనాథరెడ్డి, కొమ్మా ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తూట్రాళ్లపల్లె పంచాయతీలో సర్పంచు సంజీవరాయుడు ఆధ్వర్యంలో వైఎసోస్ర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, వెంకటనాయుడు, రామ్మోహన్, కోట చౌదరి, వార్డు మెంబర్లు తిరుపతి, పెద్దయ్య, రామచంద్ర, సర్పంచులు రుక్మాంద రెడ్డి, పద్మనాభ రెడ్డి, నాయకులు జేసీ నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, కోనా వెంకట శివారెడ్డి, కోనా దేవనాథ రెడ్డి, కొమ్మా ప్రసాద్ రెడ్డి, సాంబ శివుడు, కల్యాణ్, హనుమంత రెడ్డి, జయక్రిష్ణ, రామాంజుల రెడ్డి, మారుతి, క్రిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపప్పూరు మండలం వరదాయపల్లిలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెద్దవడుగూరు: మండలంలో ఎ.తిమ్మాపురం, రావులుడికి, పెద్దవడుగూరు గ్రామ పంచాయతీల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ బాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామియాదవ్, తాడిపత్రి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ హరినాథరెడ్డి, మండల యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, బీసీ విభాగం నాయకుడు వెంకటస్వామిగౌడ్, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ రాజశేఖర్, నాయకులు వీరారెడ్డి, కృష్ణారెడ్డి, హరికృష్ణా రెడ్డి, సత్యంరెడ్డి, బ్రహ్మానందరెడ్డి దిమ్మగుడి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, చింతలచెరువు మాజీ సర్పంచు మహేశ్వరరెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



శింగనమల: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గుంతకల్లులో బైక్ ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



గార్లదిన్నెలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



యాడికిలో వైఎస్సార్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న నాయకులు, కార్యకర్తలు.



పెద్దవడుగూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు



గుత్తిలో భారీ కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతిని నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



గుత్తి ఆర్‌ఎస్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



శింగనమలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సంక్షిప్త సమాచారం

'మొహర్రం'కు అనుమతి తప్పనిసరి

గార్లదిన్నె: మొహర్రం వేడుకలు నిర్వహించే వారు పోలీస్ స్టేషన్‌లో అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఎస్ఐ మహమ్మద్‌గౌస్ సూచించారు.సోమవారం ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో కులమతాలకు అతీతంగా కలసిమెలసి మొహర్రం జరుపుకోవాలన్నారు. వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలన్నారు.

రెండు బైక్‌ల ఢీ: ఒకరికి గాయాలు

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో రవి తేజ హోటల్ వద్ద ఆదివారం రాత్రి రెండు బైక్‌లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రాజశేఖర్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. కరిడికొండ గ్రామానికి చెందిన రాజశేఖర్ బైక్‌లో పని మీద గుత్తికి వచ్చాడు. తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా మరో బైక్ ఢీ కొనింది. తీవ్రంగా గాయపడిన రాజశేఖర్‌ను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో బంధువులు అనంతపురం తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

యువకుడిపై దాడి

గుత్తి రూరల్: మండలంలోని బాచుపల్లిలో లక్ష్మయ్య అనే యువకుడిపై సోమవారం అదే గ్రామానికి చెందిన కొందరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల వివరాల మేరకు.. లక్ష్మయ్యకు అదే గ్రామానికి చెందిన రామాంజనేయులు, సురేష్, లక్ష్మయ్య, ఏలిగాడు, సుంకప్ప, కురుపయ్య అనే వ్యక్తులతో గత కొన్ని నెలలుగా గొడవలున్నాయి. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి లక్ష్మయ్యపై వారు విచక్షణా రహితంగా దాడి చేశారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు లక్ష్మయ్యను అనంతపురంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోరీలోని మురుగు శుభ్రం చేయించండి

గుంతకల్లు: పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని గుంతాబావి వద్ద రైల్వే మోరీలో పేరుకుపోయిన మురుగును తొలగించి ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని భాగ్యనగర్ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో కమిషనర్ వెంకటరమణయ్యకు భాగ్యనగర్‌కు చెందిన పలువురు వినతి ప్రతం అందజేశారు. వారు మాట్లాడుతూ గుంతకల్లు–కల్లూరు రైలు మార్గంలోని రైళ్ల రద్దీ కారణంగా ధర్మవరం ఎల్‌సీ గేట్‌ను తరచూ వేస్తుంటారు. భాగ్యనగర్, బెంచికొట్టాల, పోర్టర్‌లైన తదితర ఏరియాలోని వాహనదారులు, పాదచారులు గుంతాబావి మోరీ గుండా వెళ్లాల్సి వస్తుంది. మోరీలో మురుగు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందన్నారు. వర్షాకాలం కావడంతో వ్యాధుల ప్రబలే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంజి, కౌన్సిలర్ సుధాకర్, క్రిష్ణ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

గుంతకల్లు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ సీపీఐ నాయకులు సోమవారం ఎంపీడీఓ శ్రీకాంత్ చౌదరికి వినతిపత్రం అందజేశారు. నాయకులు రాము, దేవేంద్ర తదితరులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో డయేరియాతోపాటు చికున్ గన్యా, డెంగీ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్నాయని, నివారణ చర్యలను ముమ్మరం చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో వీధి లైట్లను ఏర్పాటు చేయాలని, నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.

భూ సమస్య పరిష్కరించాలి

గుంతకల్లు రూరల్: సర్వే చేయించి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగా ఉన్న తన భూ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ రైతు చంద్రశేఖరరెడ్డి సోమవారం తహసీల్దార్ శేషఫణికి వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 375–సీలో తమకు 21 ఎకరాలు ఉండేదని, అందులో 1.55 ఎకరాలుఎన్నో ఏళ్లగా ఆన్‌లైన్‌లో మిగులు భూమిగా ఉండిపోయిందన్నారు. భూ సర్వే నిర్వహించి మిగులు భూమిని మా పేరున నమోదు చేయాలని గత కొంత కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

ఫిర్యాదుల స్వీకరణ

గార్లదిన్నె: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం అధికారులు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ లోకేశ్వరి గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సంబంధితశాఖల అధికారులకు అందజేసి వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

గ్రీవెన్స్‌లో 4 వినతులు

యల్లనూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు వినతులు వచ్చినట్లు తహసీల్దారు జయప్రసాద్ తెలిపారు. మూడు అగ్రికల్చర్ ఇన్‌కమ్ కోసం, ఒకటి భూమి కొలతల కోసం వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, పీఆర్ ఏఈ నరేంద్ర, ఏపీఓ షబ్బీర్‌బాషా, ఏఓ రామకృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజామణి, హౌసింగ్ ఏఈ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల తనిఖీ

శింగనమల: మండలంలోని తరిమెల గ్రామంలో శ్రీప్రశాంతి సాయి ప్రైవేట్ పాఠశాలను సోమవారం ఎంఈఓ నరసింహారాజు తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులు, వాష్‌రూంలు, రికార్డులు, బస్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. రికార్డు ప్రకారం సిబ్బంది ఉన్నారా లేదానని పరిశీలించారు. ఫీజుల వివరాలను కరెస్పాండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

బుక్కరాయసముద్రం: మండల పరిధిలోని కొర్రపాడు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకులు రాధా మనోహర్‌రెడ్డి నోటు పుస్తకాలను, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయన భార్య శ్రీలక్ష్మి, కుమారుడు సిద్ధార్థరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోటరీక్లబ్ కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ నూతన సభ్యులు

తాడిపత్రి అర్బన్: రోటరీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అలాగే 2024–2025 సంవత్సరానికి ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.వి.సుబ్రమణ్యం, కార్యదర్శిగా ఎస్.ఎం.డి.షరీఫ్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా కౌసర్‌బేగం, కార్యదర్శిగా రేణుగాదేవి ఎన్నికయ్యారు. ఆదివారం రాత్రి స్థానిక ఆర్వీస్వామి కల్యాణమండపంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ ఎం.కె. రవీంద్ర, వేద రవీంద్ర ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఓ మహిళకు ఉచితంగా కుట్టుమిషన్‌ను పంపిణీ చేయగా ఇన్నర్‌వీల్ సభ్యులు రూరల్ పరిధిలోని ఆవులతిప్పాయపల్లి సమీపంలోని జీవనాయంలోని మానసిక వికలాంగ మహిళల కోసం వ్యాయామం పరికరాన్ని వితరణగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సత్యసాయి జోన్ అసిస్టెంట్ గవర్నర్ కె.ప్రభాకర్, రోటరీ క్లబ్ సభ్యులు, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.